క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో టీడీపీ కార్యకర్త చేరిక



కండవా కప్పుతున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: మండలంలోని ఎర్రగుంటకు చెందిన మహేంద్ర వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరాడు. మాజీ ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో మహేంద్ర వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ, రామచంద్ర, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గొల్లపల్లి సర్పంచ్ మృతి



సర్పంచు గౌని అనంతమ్మ (ఫైల్)

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి గ్రామ (వైఎస్సార్‌సీపీ మద్దతురాలు) సర్పంచ్ గౌని అనంతమ్మ (75) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ఉరవకొండ: ఆమిద్యాలకు చెందిన ఎలక్ట్రీషియన్ బెస్త భాస్కర్ (25) సోమవారం మృతిచెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. ఆమిద్యాలకు చెందిన బెస్త భాస్కర్ వైరింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలోని సిద్దేశ్వరస్వామి ఆలయం వద్ద విద్యుత్ స్తంభం వద్ద మరమ్మతు చేయాలని స్థానికులు ఫోన్ చేసి పిలిచారు. విద్యుత్ స్తంభం ఎక్కిన భాస్కర్‌కు మెయిన్‌లైన్ విద్యుత్ తీగ తగిలింది. దీంతో కిందకు పడ్డాడు.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు భాస్కర్‌కు తల్లి వెంకటమ్మ, తండ్రి ఓబుళేసులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

'ఇసుక పాలసీ'ని సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం రూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని జుంజురాంపల్లి వేదావతి నది సమీపంలో సిద్ధంగా ఉన్న ఇసుక డంపింగ్ యార్డులో సోమవారం ఆయన ఉచిత ఇసుక పంపిణీని ప్రారంభించారు. డీటీ రఘు, వీఆర్‌ఓ భీమప్ప, ఈఓపీఆర్డీ రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి అశోక్ , గ్రామ సర్పంచ్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. 75 వీరాపురం గ్రామం నుంచి కేపీ దొడ్డి గ్రామానికి వెళ్లే రహదారికిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగమణి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, ఎంపీపీ భవాని, సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలు

కళ్యాణదుర్గం రూరల్: బాల్య వివాహాలతో అనర్థాలేనని సీడీపీఓ లక్ష్మీప్రసన్న అన్నారు. సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు అరికడదాం – ఆడబిడ్డలను కాపాడుదాం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా, శారీరక ఒత్తిడికి గురవుతారన్నారు. ప్రసవం సమయంలో తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు.

జెడ్పీటీసీ పదవికి రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం : జెడ్పీటీసీ ప్రభావతి వైఎస్సార్ సీపీకి నమ్మకద్రోహం చేసిందని, ఆమె పార్టీకేకాదు.. పదవికి కూడా రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు గంగాధరప్ప, మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన ప్రభావతి.. టీడీపీ అధికారంలోకి రాగానే పార్టీ సభ్యత్వానికి రాజీనామాచేసిందన్నారు. కేవలం పార్టీకి రాజీనామా చేస్తే సరిపోదని, పదవికి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శెట్టిగారి మంజునాథ్, మాజీ ఎంపీపీ మహదేవప్ప, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి లోకేష్, మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేశులు, పాతలింగప్ప, కేటీఆర్ మంజు, నాగిరెడ్డిపల్లి గోవిందు , మోహన్ పాల్గొన్నారు.



ఉరవకొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కళ్యాణదుర్గంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



రాయదుర్గంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల ప్రత్యక్ష దైవం వైఎస్సార్

- వైఎస్సార్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వ



కంబదూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వజ్రకరూరులో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రాయదుర్గం: డీహీరేహాళ్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉరవకొండ: వైఎస్సార్ సంక్షేమ పథకాల అమలుతో పేదల తలరాత మార్చారని, ఆయన్ను ప్రత్యక్ష దైవంగా కొలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లాక్‌టవర్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని క్షీరాభిషేకం చేశారు. చిన్న ముష్టూరు, రాకెట్ల, ఆమిద్యాల, షేక్షానుపల్లితో పాటు కొకుంట్లలోనూ వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీలు చంద్రమ్మ, ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు బసవరాజు, గోవిందు, వెంకటేష్, ఆసీఫ్, శర్మాస్, పచ్చి రవి, అంజి, ప్రకాష్, నగేష్, లింగన్న, ఓబన్న, హనుమంతు, ఆమిద్యాల అనిల్, వెంకటేష్, హనుమప్ప, సిద్దార్థ్, వీరాంజనేయులు, ఓబుళమ్మ, వసంతమ్మ, చిన్నా, బలరాం పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని వైఎస్సార్ పార్కు వద్ద మాజీ ఎంపీ తలారి రంగయ్య, పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, మండల కన్వీనర్ సర్వోత్తం, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, కౌన్సిలర్ పూసుల భాగ్యమ్మ, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, నాయకులు దొడగట్ట నారాయణ, బసవరాజు, గోవిందప్ప, మల్లి, ధనంజి, రామిరెడ్డి, అంజినరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు, అయ్యగార్లపల్లి, లక్ష్మంపల్లి గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. అయ్యగార్లపల్లి జెడ్పీటీసీ మంజునాథ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, ఈరన్న, ప్రకాష్, ఎంపీటీసీలు చెవుల కిష్టప్ప, నరసింహులు, శివన్న, నాయకులు పోస్ట్ రామకృష్ణ, హరినాథ రెడ్డి, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, మహాబలి, రామాంజనేయులు, లింగప్ప, టైలర్ వన్నూరుస్వామి, రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, సోమశేఖర్, బాబురావు, గౌరయ్య, అయ్యగార్లపల్లి మంజప్ప, అంజి, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



శెట్టూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



విడపనకల్లులో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

విడపనకల్లు: మండలంలోని పోలికి,హావళిగి, హంచనహాల్, పాల్తూరు, వి.కొత్తకోట,డొనేకల్లు, గడేకల్లు వేల్పుమడుగు,పెద్ద కొట్టాలపల్లి గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ హనుమంతు, నాయకులు భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, దేశాయ్ సిద్దార్థ, ఎస్సీసెల్ నాయకులు సుంకన్న, బోయ నాగేంద్ర, బోయ రాజశేఖర్, కురబ గిరిబాబు, బోయ పెద్దన్న, బోయ శ్రీరాములు, హంపయ్య, రామాంజనరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రమేష్, ప్రకాష్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, జనార్దనరెడ్డి, జగదీష్‌రెడ్డి, చిరంజీవి, గాదిలింగ, అంజి, రఘురాం,భీంరావు,గాజుల చిన్నవెంకటేశులు,శేఖర్,గోవప్ప,ఎల్లప్ప, సత్తి,హనుమంతుయాదవ్, సురేష్‌యాదవ్, హేమంత్,ఓబుళప్ప,మేకల రామాంజనేయులు,అంజి శంకర్ గౌడు, డిష్ వెంకటేశులు, ఉలిగన్న, మంగలి హనుమంతు, మడకశిర, కురుబ రాజశేఖర్, కృష్ణ,కొల్లప్ప, బసాపురం ఆంజనేయులు, కురుబ రామన్న, బసవరాజు,తిక్కన్న, లతీఫ్, పవన్ కుమార్,జగన్ పాల్గొన్నారు.

కణేకల్లు: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ కె.ఉషారాణి పూలమాలలేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, డాక్టర్ సోమన్న, సర్పంచులు వన్నూరమ్మ, కె.భాస్కర్‌రెడ్డి, పూజారి రామాంజనేయులు, ఎంపీటీసీ మారెన్న, వైఎస్సార్ సీపీ నాయకులు వేమన, గోపాల్, కె.హనుమంతరావు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, టీఎస్ఎస్ రాఫ్, చిన్న సర్మస్, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, ఇమామ్‌వలీ, గొల్ల అశోక్, హెచ్.మారెన్న, లోకేష్, ముత్తు, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణస్వామి, ఎంపీపీ నాగరాజు, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్ సర్పంచులు అతావుల్లా, రామూర్తి, వెంకటేశులు, మర్చంట్ గోపాల్, ఎంపీటీసీలు హనుమంతరాయుడు, ఆర్‌ఎంపీ ఈరన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు తిప్పేస్వామి, నాయకులు కరిగానిపల్లి రాజు, స్టుడియో కిష్ట, స్టుడియో గోపాల్, నరేష్, మంజునాథ్, నాగలక్ష్మీ, నీరుగంటి రంగనాథ్, డీలర్ తిప్పయ్య, వార్డు సభ్యులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట, పూలకుంట క్రాస్, ఆర్.కొత్తపల్లి గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. కార్యక్రమంలో యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ గోవింద, బేలోడు సర్పంచ్ ఉమేష్‌రెడ్డి, నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, బేలోడు రామాంజనేయులు, రాఘవేంద్రరెడ్డి, కేఎం రాజు, కురుబ రామాంజనేయులు, టీ.శివ బానేటి రామాంజనేయులు, నారాయణరెడ్డి, మల్లికార్జున, ఖాజాహుస్సేన్, శివారెడ్డి, సూరయ్య, వెంకటరెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

రాయదుర్గం: పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథిగృహం పక్కనున్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏరియా ఆస్పత్రి లోని రోగులకు పాలు, పళ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయకుడు పొరాళ్ల శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు వైజాక్ రిబ్కా, పార్టీ కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీలక్ష్మీ, మమత, షబ్బీర్, వన్నూర్‌స్వామి, గౌని శ్రీరామిరెడ్డి, నిజామ్, దివాకర్, రామాంజనేయులు, గంగాధర, గోరంట్ల సత్తి, బషీర్, మాజీ ఎంపీపీ నాగరాజురెడ్డి, కోఆప్షన్ సభ్యుడు దిలవర్ బాషా, రెడ్డి సంఘం అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, జంగమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పుష్పావతి, నాయకులు వైజాక్ రవి, దేశాయి చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బేలోడు రామాంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మరపురాని మహనేత వైఎస్సార్

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, గోనేహాళ్, గోవిందవాడ గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి , నాయకులు లోకేష్, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, కందేపల్లి రమేష్, జీఎం నాయకుడు, ఫొటో బసవరాజు, జయరామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వన్నూరుస్వామి, గాదిలింగ, ముక్కన్న, తిప్పేస్వామి, డాక్టర్ బసప్ప, లక్ష్మీనారాయణ, దేవరెడ్డి, మారుతి, హరి, రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, రవి, ముత్తన్న, మధు, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు నోనాపురం గంగాధరప్ప , మాజీ ఎంపీపీ మహదేవప్ప, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శెట్టిగారి మంజునాథ్, మాజీ ఎంపీటీసీలు లోకేష్, తిరుపాల్ రెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, పాత లింగప్ప, కేటీఆర్ మంజు, గోవిందు, మారుతి, తిప్పేస్వామి, ఎస్సీసెల్ నాయకులు దేవపుత్ర, ఎల్లప్ప , మంజునాథ, శివన్న ధనుంజయ , ఏసేఫ్ పాల్గొన్నా రు.

కూడేరు: కూడేరు, ఇప్పేరు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచులు హనుమంతరెడ్డి, ధనుంజయ్య, ఓబులేసు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్,కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, నేతలు దేవేంద్ర, రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, విజిరెడ్డి, గంగాధర్, శ్రీనివాసులు, క్రిష్టారెడ్డి, వేణు, తిమ్మారెడ్డి , సంగప్ప, సిద్దారెడ్డి, వన్నూరు స్వామి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళంలో సర్పంచ్ దురుగమ్మ భర్త ఉలుగప్ప, వైస్ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వజ్రహొన్నూరు ఎంపీటీసీ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.మండలంలోని మెచ్చిరి, టి.వీరాపురం, వేపరాల క్రాస్, బొమ్మక్కపల్లి వద్ద నాయకులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందప్ప, మల్లికార్జున, చంద్ర, కిష్టప్ప, రాయంపల్లి రామాంజనేయులు, బొమ్మక్కపల్లి రామిరెడ్డి, అప్పయ్య, వజ్రహొన్నూరు ఎర్రిస్వామి, కోనాపురం కెంచప్ప తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని బెళుగుప్ప, రామసాగరం, నక్కలపల్లి, బెళుగుప్ప తండాలో వైఎస్సార్ జయం తి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామాంజనేయులు,ఏడీసీసీబీ మాజీ డైరెక్టర్ శివలింగప్ప, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, మాజీ కన్వీనర్ శ్రీనివాస్, సర్పంచ్‌లు బెళుగుప్ప సాలిబాయి, నక్కలపల్లి రామిరెడ్డి, రమనేపల్లి రమేష్, అంకంపల్లి రుద్రానంద, పార్టీ గ్రామ కన్వీనర్‌లు పూల ప్రసాద్, శ్రీనివాస్‌నాయక్, నక్కలపల్లి కేశవరెడ్డి, ఎంపీటీసీ వీరబొమ్మన్న, నాయకులు రాజగోపాల్, గోవిందరెడ్డి, వెంకటేశులు, కేశవరెడ్డి, తిమ్మారెడ్డి, పాతన్న, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, రాముురాయల్, వేణుగోపాల్,నారాయణస్వామి, తిప్పయ్య, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, నరిగన్న, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, అనిల్, గంగాదర్, తిప్పేస్వామినాయక్, గాంగ్యానాయక్, నరేంద్ర, మల్లేసు, బీమన్న, పెద్దన్న, ధనుంజయ పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, సర్పంచు మోనాలిసా, మల్లెల జగదీష్, శివాజీనాయక్, నాయకులు రవికాంతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, బీసీ సెల్ కార్యదర్శి డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు రాకెట్ల బాబు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, వార్డు సభ్యుడు అచ్చనా మధుసూదన్, కిసాన్‌సెల్ నాయ కుడు వీరభద్ర గౌడ్, రఘుపతి, బెస్త ఆది, రమేష్, ప్యాపిలి కిష్టప్ప, సికిందర్, చటర్జీ రాయల్ పాల్గొన్నారు.

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించా రు.కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భోజరాజ్‌నాయక్, సర్పంచులు లక్ష్మీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు మహేష్, ఎర్రిస్వామి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాయకుడు సందీప్ పాటిల్, హనుమంతరెడ్డి, ఉప సర్పంచ్ కల్లి మల్లికార్జున, నల్లబండ్ల వన్నూరప్ప, శంఖరప్ప, వలీబాషా పాల్గొన్నారు. సాములాపురం, కల్యం, గౌడిశెలపల్లి గ్రామాల్లోనూ వేడుకలు నిర్వహించారు.



బొమ్మనహాళ్‌లో వైఎస్ విగ్రహానికి నివాళి



కణేకల్లులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కుందుర్పిలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



గుమ్మఘట్టలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కొనకొండ్లలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

కంబదూరు: ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్ అని జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు,బీసీ,రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, వైస్ ఎంపీపీ బీమేష్ అన్నారు. సోమవారంకంబదూరు, తిమ్మాపురం, నూతిమడుగులో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచులు హరినాథ్, రాజగోపాల్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ రామ్మోహన్, ఎంపీటీసీలు కుమార్, సోమశేఖర్, వడ్డే వెంకటప్ప, విల్సన్, నాయకులు అండేపల్లి రామాంజనేయులు, లింగమూర్తి, మల్లురి వెంకటేశులు, ఫయాజ్, చంద్ర,పవన్, రాజు, కొడతల ప్రసాద్, శివప్రసాద్, రామస్వామి, అంజి,గోవింద్, అండేపల్లి రమేష్, మార్కు, కేశవులు, హరి, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, శీన, బేల్దారి హనుమంతరాయుడు, అనిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, వైఎస్సార్ సీపీ యువనేత, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి అన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. సోమవారం కొనకొండ్ల గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, వజ్రకరూరు ఉపసర్పంచు మధుసూదన్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ నాయకుడు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రామచంద్ర, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, శివలింగ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కూడేరు : వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



బెళుగుప్పలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



74 ఉడేగోళం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కంబదూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

టీడీపీ నాయకుల దాడులు అప్రజాస్వామికం

- మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: టీడీపీ నాయకుల దాడులు అప్రజాస్వామికమని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. సోమవారం ఎర్రబోరేపల్లిలో, కంబాలపల్లి గ్రామాల్లో టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన బాధిత కుటుంబాలను మాజీ ఎంపీ పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన రూ.50వేల చెక్కును బాగూరప్ప, గొల్ల జయమ్మ కుటుంబానికి అందజేశారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంజునాథ రెడ్డి, బాలప్ప, కాటప్ప, జేవిరారెడ్డి, పాతలింగా రెడ్డి, రామచంద్ర, శివలింగ, బాగూరప్ప, జ్ఞానేంద్ర రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీలు మల్లేష్, శివన్న వెంకటరమణ, రామ లింగా రెడ్డి, వెంకటన్న, అయ్యగార్లపల్లి మంజప్ప పాల్గొన్నారు.

కుందుర్పి: టీడీపీ నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు అని, అండగా ఉంటామని మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. సోమవారం ఆయన మలయనూరులో పర్యటించారు. టీడీపీ నాయకులు దాడుల్లో గాయపడిన మలయనూరు పూజారి లక్ష్మీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ ఓబన్న తదితరులు మాజీ ఎంపీకి జరిగిన ఘటనపై వివరించారు. ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు ముజీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.



కంబాలపల్లిలో బాధితురాలికి చెక్కులను అందిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

జాతీయ రహదారిపై గడేకల్లువాసుల ధర్నా

విడపనకల్లు: గడేకల్లు గ్రామంలో 67వ జాతీయ రహదారిపై సోమవారం గ్రామస్తుల పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి, నిరసన తెలియజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ జాతీయ రహదారి మరమ్మతులో భాగంగా విచ్చల విడిగా తవ్వి, వదిలేశారని, దీంతో రోజూ వందలాదిగా వాహనాలు రాకపోకలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాల్లోకి దుమ్మూధూళి చేరుతోందన్నారు. దీంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయన్నారు. దీనిపై అనేకసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ఎస్‌ఐ ఖాజాహుస్సేన్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. ఈనెల 22,23 తేదీల్లో గ్రామంలో పెద్ద ఎత్తున భీమలింగేశ్వరస్వామి రథోత్సవం జరుగుతుందని, దుమ్మూధూళితో ఇబ్బందులు పడాల్సివస్తుందని గ్రామస్తులు ఎస్‌ఐతో వాపోయారు. దీంతో ఎస్‌ఐ జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో సమస్యను తెలియజేశారు.

సంక్షిప్త సమాచారం

ఏఓ కార్యాలయంలో పాము కలకలం



ఏఓ కార్యాలయం తలుపుల వద్ద ఉన్న పాము

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ఏఓ కార్యాలయంలో పాము కలకలం రేపింది. సోమవారం కార్యాలయానికి వచ్చిన ఏఓ సరిత మెట్లు ఎక్కుతుండగా పిచ్చుక అరుపులు వినిపించాయి. కిటికీలో కూర్చొన్న పిచ్చుకను పాము నోట కరుచుకోవడం గమనించిన ఆమె భయంతో పరుగు తీశారు. కార్యాలయ గోడకు ఉన్న రంధ్రాల్లోకి వెళ్లిన పాము ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో వారు వెనుదిరిగారు.

యువతి ఆత్మహత్యాయత్నం

బెళుగుప్ప: జీడిపల్లి వద్ద బీబిశ్రీ అనే యువతి తండ్రి మందలించాడని పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్యాయత్నం చేసింది. వివరాలు..మహారాష్ట్రలోని రాయఘడ్ జిల్లా బానువాడికి చెందిన సునీల్ బొగ్గులు కాలుస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూతురును తండ్రి మందలించాడని ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టాలి

ఉరవకొండ: ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించడమే రాయలసీమ విద్యార్థి యువజన సంఘం లక్ష్యమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికలు, బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఆర్‌ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో అమ్మాయిల భద్రత, ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్‌కుమార్ మాట్లాడారు. నాయకులు భీమేష్, ఎర్రిస్వామి, మురళి, చరణ్, ఠాగూర్ పాల్గొన్నారు.